


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 28 మే 2025

పేజీలు - 10




## తెలుగుదేశంలో...

# కార్యకర్తే అధినేత

### పార్టీకి ప్రాణం.. ఆయుధం వారే..

### వైభవంగా ప్రారంభమైన మహానాడు



- వారి త్యాగాలు వృథా కానివ్వం, అండగా ఉంటాం
- కార్యకర్తల పోరాట ఫలితమే ఈ అద్భుత విజయం
- అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్
- 'స్టేట్ ఫస్ట్' మన సంకల్పం- 'పాజిటివ్ పాలిటిక్స్' మన విధానం
- బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన ఏకైక పార్టీ టీడీపీనే
- 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించాం
- 1982 నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు మనది రాజీలేని పోరాటం
- కడప మహానాడు తొలిరోజు ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు
- వచ్చే ఎన్నికల్లో కడపలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుద్దామని పిలుపు

## తెలుగుప్రజల భవిష్యత్ కోసమే



# ఆరు శాసనాలు!

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

కాలం మారుతోంది... ప్రజల అవసరాలు మారుతున్నాయి... వారి ఆలోచన విధానం కూడా మారుతోంది... పార్టీ మూల సిద్ధాంతం స్ఫూర్తితో ప్రస్తుత ప్రజా అవసరాలకు అనుగుణంగా కీలక విధానపరమైన మార్పులు తీసుకురావాలి, ఇందుకోసం ..మిగతా 3పేజీలో




# కార్యకర్తే అధినేత



కడప బ్యూరో – మేజర్‌న్యూస్

కాలం మారుతోంది... ప్రజల అవసరాలు మారుతున్నాయి... వారి ఆలోచన విధానం కూడా మారుతోంది... పార్టీ మూల సిద్ధాంతం స్ఫూర్తితో ప్రస్తుత ప్రజా అవసరాలకు అనుగుణంగా కీలక విధానపరమైన మార్పులు తీసుకురావాలి, ఇందుకోసం ఆరు శాసనాలను తాను ప్రతిపాదిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధుల నుద్దేశించి యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ... విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావుగారు పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగుజాతి ఆత్మగౌరవం. అన్నదాతలకు అండగా నిలిచేందుకు పుట్టింది మన పార్టీ, కార్మికుల కష్టాలు తీర్చేందుకు పెట్టింది మన పార్టీ , పేదవాళ్లకు కనీస అవసరాలైన కడుపు నిండా భోజనం, కట్టుకోవడానికి బట్టలు, ఉండేందుకు పక్కా ఇల్లు ఇవ్వాలన్న ధ్యేయంతో అన్నగారు పార్టీ పెట్టారు. కుల,మత,ప్రాంతీయ అజెండాలతో ఎన్నో పార్టీలు పుట్టినా తెలుగుజాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం. 43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం. మనకు అధికారం కొత్తకాదు... ప్రతిపక్షమూ కొత్తకాదు. అధికారం ఉన్నా లేకపోయినా తెలుగు వారికి కష్టం వస్తే మొదట స్పందించే పార్టీ తెలుగుదేశం. సమాజమే దేవాలయం .. ప్రజలే దేవుళ్ళు అని ఆరోజు అన్నగారు అన్నారు. మన అధినేత చంద్రబాబు గారి దగ్గర నుండి కార్యకర్తల వరకూ అందరం ఏదో ఒక రూపంలో ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా అడుగులు వెయ్యాలి, సమకాలీన సమాజంలో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు చర్చ జరిగాలి. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. పార్టీని మరో 40 ఏళ్లపాటు నడిపించడానికి అవసరమైన కీలక నిర్ణయాలపై ఈ మహానాడు వేదికగా చర్చించాలి. మార్పు అనేది శాశ్వతంగా ఉంటుందని నమ్మే పార్టీ తెలుగుదేశం.

**ఆరుశాసనాలతో భవిష్యత్ ప్రణాళికలు**

అన్న ఎన్టీఆర్ హయాంలో ఆత్మాభిమానం నినాదం నియంతృత్వాన్ని తరిమేసింది. చంద్రబాబు హయాంలో ఆత్మవిశ్వాసం అనే నినాదం తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాది పడింది. ఇప్పుడు ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ... ప్రజలకు, పార్టీకి, కార్యకర్తలకు మంచి భవిష్యత్తును అందించే లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలు రూపొందించాల్సిన సమయం వచ్చింది. ఇందుకోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నాను.

1)తెలుగుజాతి విశ్వఖ్యాతి: దేశం దేశంలో తెలుగుదేశం వల్లే తెలుగువారికి ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉంది. ఒకనాడు అన్న ఎన్టీఆర్ ను బర్త్ రఫ్ చేస్తే ఢిల్లీ మెడలు వంచి మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అదీ తెలుగుజాతి పౌరుషం. తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది మన చంద్రన్న. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా తెలుగువారు ప్రపంచంలో నెం. 1 స్థానంలో ఉండాలి. అన్నిరంగాల్లో మన తెలుగువారే ముందుండాలి. దీనినే అజెండాగా పెట్టుకొని మనం పనిచేయాలి.

2)యువగళం: తెలుగుదేశం పార్టీలో యువతకు పెద్దపీట వేయబోతున్నాం. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం, పనిచేసేవారిని ప్రోత్సహిస్తాం. గతప్రభుత్వం హెచ్ ఎస్ బిసి, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలను తరిమేసింది. మన ప్రభుత్వంలో టిసిఎస్, ఎల్ జి ఎలక్ట్రానిక్స్, ఎన్ టిపిసి, బిపిసిఎల్, రిలయన్స్ సిబిజి, ఆర్సెలార్ మిట్టల్ వంటి బడా కంపెనీలను తీసుకువచ్చాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 పోస్టులో జూన్ మాసంలో భర్తీచేస్తున్నాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం.

3)స్త్రీశక్తి: అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది మన చంద్రన్న. గత ప్రభుత్వంలో శాసనసభ సాక్షిగా మహిళలను అవమానించారు. సొంత తల్లిని, చెల్లిని మెడపట్టి రోడ్డుపైకి గెంటేశారు. ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్, మహిళలకు విశ్వవిద్యాలయాలు, దీపం పథకం ప్రవేశపెట్టింది తెలుగుదేశం. రానున్నరోజుల్లో మహిళలను మరింత బలోపతం చేసేందుకు స్త్రీ శక్తిద్వారా మనం కృషిచేయాలి. పార్టీ పదవుల దగ్గర్నుంచి అన్నిరంగాల్లో మహిళలకు సమాన బాధ్యత, భద్రత కల్పించాలి. ఈరోజు నేను కొన్ని విషయాలు మీకు చెప్పాలని అనుకుంటున్నాను. చట్టాలు, శిక్షల వల్ల సమాజంలో మార్పురాదు. మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి. ఇప్పుడు కూడా కొన్ని పదాలు వాడుతున్నారు. గాజులు తొడ్డుకున్నావా, చీరకట్టుకున్నావా, ఆడపిల్లలా ఏడవొద్దు లాంటి పదాలు మనం మానేయాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది. మనం ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మహిళా మంత్రి నాకు చీర, గాజులు పంపిస్తా అన్నారు. అవి పంపిస్తే నా అక్కచెల్లెమ్మలకు కానుకగా ఇచ్చి కాళ్లు మొక్కుతానని చెప్పాను.

4) పేదల సేవలో–సోషల్ రీఇంజనీరింగ్: పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, పెన్షన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్. చాలీచాలని పెన్షన్ 5రెట్లు పెంచి 200 నుంచి 1000 రూపాయలు చేసింది, వెయ్యి నుంచి 2వేలు చేసింది మన చంద్రబాబు గారు. ఇప్పుడు దేశంలోనే ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 4వేల రూపాయల పెన్షన్ మన చంద్రన్న అందిస్తున్నారు. డ్వాక్రా, దీపం, అన్న క్యాంటీన్ ఇచ్చింది మన చంద్రన్న. భారతదేశంలో ఏ నాయకుడు సాహసం చేయలేదు. మన నాయకుడు సాహసం చేసి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా బాబు సూపర్–6 హామీని అమలుచేసే దిశగా ముందుకు సాగుతున్నాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచాం. మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. మెగా డిఎస్సీ ప్రకటించాం. వచ్చేనెలలో తల్లికి వందనం ఇస్తున్నాం. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తాం. ఇప్పుడు పి–4 కాన్సెప్ట్ తో పేదరికం నుంచి కుటుంబాలను బయటకు తీసుకురావడానికి చేయూతనందిస్తున్నారు మన చంద్రన్న. టిడిపి ఆవిర్భావం తర్వాత బడుగు, బలహీనవర్గాలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది. పార్టీకి పునాదిగా ఉన్న బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. అందరి ఆమోదంతో ఎస్సీ వర్గీకరణ చేసింది తెలుగుదేశం పార్టీ. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

5)అన్నదాతకు అండగా: రైతు లేకపోతే సమాజమే లేదు. ఈ సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన పార్టీ తెలుగుదేశం. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర్నుంచి మన సిబిఎన్ వరకు రైతుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషిచేశాం. డ్రిప్ ఇరిగేషన్ దగ్గరనుంచి నీటిపారుదల ప్రాజెక్టులు, సబ్సిడీలు ఇవ్వడమేగాక ఉద్యాన పంటలను ప్రోత్సహించింది తెలుగుదేశం. ఈరోజు మనం ఆక్వా, పామాయిల్, కోకోలో నెం.1, మామిడి, జీడిపంటల్లో నెం.2 స్థానాల్లో ఉన్నాం. దీనికి కారణం తెలుగుదేశం. అన్నదాతకు తెలుగుదేశం ఎప్పుడూ అండగా ఉంటుంది. పొగాకు, కోకో, మిర్చి ధరలు పడిపోతే మద్దతు ధర ఇచ్చి ఆదుకుంది మన నాయకుడు చంద్రబాబుగారు. బంగారం లాంటి భూములు మన రాష్ట్రంలో ఉన్నాయి. చేయూతనందిస్తే మన రైతులు బంగారం పండిస్తారు. అందుకే అన్నదాతకు అండగా అనే విధానాన్ని అమలుచేయాలి.

6) కార్యకర్తే అధినేత: ఒక అంజిరెడ్డి తాత, ఒక మంజుల, ఒక తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. ఆనాడు పుంగనూరు నియోజకవర్గంలో అంజిరెడ్డి తాత తొడగొట్టి మీసాలు మెలేసి నామినేషన్ వేసి చూపించారు. ప్రత్యర్థుల దాడిలో రక్తం కారుతున్న భయపడకుండా బూత్ లో నిలబడింది మన అక్క మంజుల. తోట చంద్రయ్య గురించి ఎంత చెప్పినా తక్కువ. నడివీధిలో కత్తి గొంతుపై పెట్టి ఒక్కసారి వారి నాయకుడికి జై చెప్పమంటే... జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని ప్రాణాలు కోల్పోయాడు చంద్రయ్య. ఎపిలో ఎప్పుడూ లేనివిధంగా చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చాం. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే మన బలం, బలగం. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటిమంది కుటుంబసభ్యులు మనకి ఉన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. కార్యకర్త చెమట వల్లే ఈనాడు మేం ఇక్కడ కూర్చున్నాం. ఆనాడు మీరు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజల్లోకి తీసుకెళ్లారు. శంఖారావం చేయాలని అంటే మీరంతా ముందుకు వచ్చారు. కార్యకర్తలు నాయకులు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగండి, పార్టీనే మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తుంది. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలను ఆదుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. కార్యకర్తలకు 5లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ. కార్యకర్తకు కష్టమొస్తే మొదట స్పందించేది తెలుగుదేశం పార్టీ. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలకు అండగా నిలబడింది తెలుగుదేశం. అనంతపురంలో ఫ్యాక్షన్ లో చనిపోయిన కార్యకర్తల కుటుంబసభ్యులు అటువైపు వెళ్లకూడదని చంద్రబాబుగారు ఎన్టీఆర్ మోడల్ స్కూలు ఏర్పాటుచేశారు. వారికి తండ్రిగా నిలబడటం నా బాధ్యత అని చెప్పారు. యువగళం పాదయాత్రలో వారి కష్టాలు నేరుగా చూశాను. చంద్రబాబు సాయాన్ని ఆ పిల్లలు ఇప్పటికీ మర్చిపోవడం లేదు. అలాంటి కార్యకర్తలను ఆదుకోవడానికి, వారు సొంత కాళ్లపై నిలబడేందుకు పార్టీ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఆరు శాసనాలు కీలకమైనవి. నా తెలుగు కుటుంబం సాక్షిగా ఈ మహానాడు వేదికపై ఆరుశాసనాలను ప్రతిపాదిస్తున్నాను, ఈ ఆరుశాసనాలను బలపర్చాల్సిందిగా యువనేత లోకేష్ కోరారు.

# సీమ ముఖచిత్రం మార్చింది టీడీపీనే : సీఎం చంద్రబాబునాయుడు

కడప బ్యూరో – మేజర్‌న్యూస్

రాయలసీమ ముఖచిత్రం మార్చింది టీడీపీనే. ఈ ప్రాంతంలో అభివృద్ధి కనిపిస్తోందంటే టీడీపీనే కారణమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ.. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్రపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. అమరావతి పూర్తి చేస్తాం. సాగునీరు ఇవ్వడం ద్వారా సీమ స్థితిగతులు మార్చాలని ఎన్టీఆరే మొదట సంకల్పం చేశారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలో ఫ్యాక్షనిజం అంతం చేశాము. తెలుగుగంగ, కేసీ కెనాల్, హంద్రినీవా, నగరి గాలేరు, ముచ్చుమర్రి పూర్తి చేసింది టీడీపీనే. సీమ ముఖచిత్రం మార్చిన పార్టీ టీడీపీనే. 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ తెచ్చి 90 శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ ఇచ్చింది టీడీపీనే. గత ఐదేళ్లలో ఒక్కపైసా కూడా ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టలేదు. 2014 – 19లో రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. హంద్రినీవా వెడల్పు చేస్తున్నాం. ఈ ఏడాదే పూర్తి చేసి చివరి భూములకు నీరిస్తాం. పోలవరం–బనకచర్లకు శ్రీకారం చుట్టబోతున్నాం. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లుల పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో 5 రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ప్రారంభిస్తున్నాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి , అనంతపురం కేంద్రాలుగా ప్రతి కుటుంబంలో ఎంట్రప్రెన్యూర్‌ను తయారుచేస్తాం. మండల పార్టీ అధ్యక్షులు, పార్లమెంటరీ నేతలు, క్లస్టర్ ఇన్ చార్జులు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సమర్థ నాయకత్వాన్ని తయారుచేసుకోవాలి. శక్తి పెంచుకోవాలి. మనది పొలిటికల్ గవర్నెన్స్. ప్రతి కార్యకర్త ఈ ప్రభుత్వంలో భాగస్వామి అయ్యి వారి ద్వారా పాలన జరిగినప్పుడు నిజమైన పొలిటికల్ గవర్నెస్ సాధ్యం. ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానం పెరగాలి. దానికి మహానాడు ఒక వేదిక కావాలి. మహానాడు ద్వారా ఒకటే చెబుతున్నాను. ఏపీని, తెలుగుజాతిని నెంబర్ వన్ చేసే వరకూ నిరంతరం పనిచేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

**పహల్గాం మృతులు, వీర సైనికులకు నివాళి...**




మరోవైపు మహానాడుకు వచ్చిన టీడీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాంస్కృతిక కార్యక్రమాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఫోటో గ్యాలరీని తిలకించారు. రక్త దాన శిబిరంలో పాల్గొన్నారు. అలాగే సభ ప్రారంభమైన తర్వాతపహల్గాం మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో పోరాడి వీరమరణం పొందిన సైనికులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అటు తెలుగుదేశం పార్టీలో మరణించిన వారికి కూడా సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## భూవివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**ఆరుమందికి గాయాలు,**
**-మెరుగైన వైద్యం కోసం కర్నూలు, కడపకు తరలింపు**



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం వి.రాజుపాలెం గ్రామంలో భూ వివాదంలో మంగళ వారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇందులో ఒక వర్గానికి చెందిన ఆరుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా, మరోవర్గంలో ముగ్గురికి గాయలైనట్లు పోలీసులు తెలిపారు. గాయలైన వారిని మెరుగైన వైద్య చికిత్స కోసం కర్నూలు, కడప రిమ్స్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా ఇరు వర్గాల వారి మధ్య భూవివాదం నడుస్తోందని. గత రెండు వారాల క్రితం కూడా ఘర్షణ జరిగి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయలు కాగా స్థానిక చాపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనదని తెలిపారు. గాయాలైన వారిలో నలిసింగ్ పవన్, నలిసింగ్ మధు, నలిసింగ్ కృష్ణయ్య, నలిసింగ్ కిషోర్,నలిసింగ్ గంగయ్య మరొకరున్నారని నలిసింగ్ మదుకు, కృష్ణయ్య కు బలమైన గాయాలుకాగా మెరుగైన వైద్యం కోసం కర్నూల్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు, మరోవర్గంలో పళ్లెం వెంకట సుబ్బయ్య, పళ్లెం రమణ మరియు పళ్లెం మహేష్ కు గాయలైనట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## మహానాడు కదిలిన బి. మఠం తెలుగుదేశం నాయకులు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** కడపలో మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగు దేశం పార్టీ మహానాడు మొదటి రోజు కార్యక్రమానికి మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మహానాడు సభకు హాజరైన మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఏపీ రవీంద్ర బి.మఠం మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల తెలుగుదేశం నాయకులు యల్లటూరు సాంబశివారెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, పూజ శివయ్య, మేకల సుధాకర్, నాగయ్య, గంగరాజు, రమణ రెడ్డి, వీరయ్య, తెలుగు దేశం పార్టీ, నాయకులు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## మహానాడు భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉంది

**మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



**కడప, మేజర్‌న్యూస్ :** కడపలో తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు మొదటి రోజున ప్రతినిధుల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యకర్తలు దిశా నిర్దేశం చేసే అంశలు కార్యకర్తలకు, నాయకులకు ఎంతో ఉత్తేజం రేపాయని, మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మహానాడు పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీ రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి సహకారంతో బుధవారం ఈరోజు మే 26 కడప పబ్బాపురంలో మొదటిరోజు జరిగిన మహానాడు పండుగ విజయవంతంలో నేను భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది కడపలో 43వ మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు పండుగలో రెండు తెలుగు రాష్ట్రాలే కాదు దేశం నలమూలల నుండి లక్షలాదిమంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నందమూరి తారకరామారావు గారి అభిమానులు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, కడప నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు,ప్రతి ఒక్క తెలుగుదేశం కుటుంబ సభ్యులకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా దగ్గరుండి మహానాడు పండగ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించి మహానాడు పండగలు నాకు

# తెలుగుప్రజల భవిష్యత్ కోసమే ఆరు శాసనాలు!

(మొదటి పేజీ తరువాయి)

**కాలానుగుణంగా పార్టీలో విధానపరమైన మార్పులు**

**43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం!**

**అధికారంతో సంబంధం లేకుండా సేవ చేస్తూనే ఉన్నాం**

**తెలుగుజాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం**

**ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ -6 అమలులో ముందుకే!**

**కడప మహానాడు వేదికపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్**




ఆరు శాసనాలను తాను ప్రతిపాదిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధుల నుద్దేశించి యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ... విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావుగారు పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగుజాతి ఆత్మగౌరవం. అన్నదాతలకు అండగా నిలిచేందుకు పుట్టింది మన పార్టీ, కార్మికుల కష్టాలు తీర్చేందుకు పెట్టింది మన పార్టీ , పేదవాళ్లకు కనీస అవసరాలైన కడుపు నిండా భోజనం, కట్టుకోవడానికి బట్టలు, ఉండేందుకు పక్కా ఇల్లు ఇవ్వాలన్న ధ్యేయంతో అన్నగారు పార్టీ పెట్టారు. కుల,మత,ప్రాంతీయ అజెండాలతో ఎన్నో పార్టీలు పుట్టినా తెలుగుజాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం. 43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం. మనకు అధికారం కొత్తకాదు... ప్రతిపక్షమూ కొత్తకాదు. అధికారం ఉన్నా లేకపోయినా తెలుగు వారికి కష్టం వస్తే మొదట స్పందించే పార్టీ తెలుగుదేశం. సమాజమే దేవాలయం .. ప్రజలే దేవుళ్ళు అని ఆరోజు అన్నగారు అన్నారు. మన అధినేత చంద్రబాబు గారి దగ్గర నుండి కార్యకర్తల వరకూ అందరం ఏదో ఒక రూపంలో ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా అడుగులు వెయ్యాలి, సమకాలీన సమాజంలో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు చర్చ జరిగాలి. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. పార్టీని మరో 40 ఏళ్లపాటు నడిపించడానికి అవసరమైన కీలక నిర్ణయాలపై ఈ మహానాడు వేదికగా చర్చించాలి. మార్పు అనేది శాశ్వతంగా ఉంటుందని నమ్మే పార్టీ తెలుగుదేశం.

**ఆరుశాసనాలతో భవిష్యత్ ప్రణాళికలు**

అన్న ఎన్టీఆర్ హయాంలో ఆత్మాభిమానం నినాదం నియంతృత్వాన్ని తరిమేసింది. చంద్రబాబు హయాంలో ఆత్మవిశ్వాసం అనే నినాదం తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాది పడింది. ఇప్పుడు ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ... ప్రజలకు, పార్టీకి, కార్యకర్తలకు మంచి భవిష్యత్తును అందించే లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలు రూపొందించాల్సిన సమయం వచ్చింది. ఇందుకోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నాను.

1)తెలుగుజాతి విశ్వఖ్యాతి: దేశం దేశంలో తెలుగుదేశం వల్లే తెలుగువారికి ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉంది. ఒకనాడు అన్న ఎన్టీఆర్ ను బర్త్ రఫ్ చేస్తే డిల్లీ మెడలు వంచి మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అదీ తెలుగుజాతి పౌరుషం. తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది మన చంద్రన్న. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా తెలుగువారు ప్రపంచంలో నెం. 1 స్థానంలో ఉండాలి. అన్నిరంగాల్లో మన తెలుగువారే ముందుండాలి. దీనినే అజెండాగా పెట్టుకొని మనం పనిచేయాలి.

2)యువగళం: తెలుగుదేశం పార్టీలో యువతకు పెద్దపీట వేయబోతున్నాం. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం, పనిచేసేవారిని ప్రోత్సహిస్తాం. గతప్రభుత్వం హెచ్ ఎస్ బిసి, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలను తరిమేసింది. మన ప్రభుత్వంలో టిసిఎస్, ఎల్ జి ఎలక్ట్రానిక్స్, ఎన్ టిపిసి, బిపిసిఎల్, రిలయన్స్ సిబిజి, ఆర్సెలార్ మిట్టల్ వంటి బడా కంపెనీలను తీసుకువచ్చాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 పోస్టులో జూన్ మాసంలో భర్తీచేస్తున్నాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం.

3)స్త్రీశక్తి: అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది మన చంద్రన్న. గత ప్రభుత్వంలో శాసనసభ సాక్షిగా మహిళలను అవమానించారు. సొంత తల్లిని, చెల్లిని మెడపట్టి రోడ్డుపైకి గెంటేశారు. ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్, మహిళలకు విశ్వవిద్యాలయాలు, దీపం పథకం ప్రవేశపెట్టింది తెలుగుదేశం. రానున్నరోజుల్లో మహిళలను మరింత బలోపతం చేసేందుకు స్త్రీ శక్తిద్వారా మనం కృషిచేయాలి. పార్టీ పదవుల దగ్గర్నుంచి అన్నిరంగాల్లో మహిళలకు సమాన బాధ్యత, భద్రత కల్పించాలి. ఈరోజు నేను కొన్ని విషయాలు మీకు చెప్పాలని అనుకుంటున్నాను. చట్టాలు, శిక్షల వల్ల సమాజంలో మార్పురాదు. మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి. ఇప్పుడు కూడా కొన్ని పదాలు వాడుతున్నారు. గాజులు తొడ్డుకున్నావా, చీరకట్టుకున్నావా, ఆడపిల్లలా ఏడవొద్దు లాంటి పదాలు మనం మానేయాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది. మనం ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మహిళా మంత్రి నాకు చీర, గాజులు పంపిస్తా అన్నారు. అవి పంపిస్తే నా అక్కచెల్లెమ్మలకు కానుకగా ఇచ్చి కాళ్లు మొక్కుతానని చెప్పాను.

4) పేదల సేవలో-సోషల్ రీఇంజనీరింగ్: పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, పెన్షన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్. చాలీచాలని పెన్షన్ 5రెట్లు పెంచి 200 నుంచి 1000 రూపాయలు చేసింది, వెయ్యి నుంచి 2వేలు చేసింది మన చంద్రబాబు గారు. ఇప్పుడు దేశంలోనే ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 4వేల రూపాయల పెన్షన్ మన చంద్రన్న అందిస్తున్నారు. డ్వాక్రా, దీపం, అన్న క్యాంటీన్ ఇచ్చింది మన చంద్రన్న. భారతదేశంలో ఏ నాయకుడు సాహసం చేయలేదు. మన నాయకుడు సాహసం చేసి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా బాబు సూపర్-6 హామీని అమలుచేసే దిశగా ముందుకు సాగుతున్నాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచాం. మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. మెగా డిఎస్సీ ప్రకటించాం. వచ్చేనెలలో తల్లికి వందనం ఇస్తున్నాం. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తాం. ఇప్పుడు పి-4 కాన్సెప్ట్ తో పేదరికం నుంచి కుటుంబాలను బయటకు తీసుకురావడానికి చేయూతనందిస్తున్నారు మన చంద్రన్న. టిడిపి ఆవిర్భావం తర్వాత బడుగు, బలహీనవర్గాలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది. పార్టీకి పునాదిగా ఉన్న బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. అందరి ఆమోదంతో ఎస్సీ వర్గీకరణ చేసింది తెలుగుదేశం పార్టీ. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

5)అన్నదాతకు అండగా: రైతు లేకపోతే సమాజమే లేదు. ఈ సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన పార్టీ తెలుగుదేశం. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర్నుంచి మన సిబిఎన్ వరకు రైతుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషిచేశాం. డ్రిప్ ఇరిగేషన్ దగ్గరనుంచి నీటిపారుదల ప్రాజెక్టులు, సబ్సిడీలు ఇవ్వడమేగాక ఉద్యాన పంటలను ప్రోత్సహించింది తెలుగుదేశం. ఈరోజు మనం ఆక్వా, పామాయిల్, కోకోలో నెం.1, మామిడి, జీడిపంటల్లో నెం.2 స్థానాల్లో ఉన్నాం. దీనికి కారణం తెలుగుదేశం. అన్నదాతకు తెలుగుదేశం ఎప్పుడూ అండగా ఉంటుంది. పొగాకు, కోకో, మిర్చి ధరలు పడిపోతే మద్దతు ధర ఇచ్చి ఆదుకుంది మన నాయకుడు చంద్రబాబుగారు. బంగారం లాంటి భూములు మన రాష్ట్రంలో ఉన్నాయి. చేయూతనందిస్తే మన రైతులు బంగారం పండిస్తారు. అందుకే అన్నదాతకు అండగా అనే విధానాన్ని అమలుచేయాలి.

6) కార్యకర్తే అధినేత: ఒక అంజిరెడ్డి తాత, ఒక మంజుల, ఒక తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. ఆనాడు పుంగనూరు నియోజకవర్గంలో అంజిరెడ్డి తాత తొడగొట్టి మీసాలు మెలేసి నామినేషన్ వేసి చూపించారు. ప్రత్యర్థుల దాడిలో రక్తం కారుతున్న భయపడకుండా బూత్ లో నిలబడింది మన అక్క మంజుల. తోట చంద్రయ్య గురించి ఎంత చెప్పినా తక్కువ. నడివీధిలో కత్తి గొంతుపై పెట్టి ఒక్కసారి వారి నాయకుడికి జై చెప్పమంటే... జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని ప్రాణాలు కోల్పోయాడు చంద్రయ్య. ఎపిలో ఎప్పుడూ లేనివిధంగా చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చాం. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే మన బలం, బలగం. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటిమంది కుటుంబసభ్యులు మనకి ఉన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. కార్యకర్త చెమట వల్లే ఈనాడు మేం ఇక్కడ కూర్చున్నాం. ఆనాడు మీరు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజల్లోకి తీసుకెళ్లారు. శంఖారావం చేయాలని అంటే మీరంతా ముందుకు వచ్చారు. కార్యకర్తలు నాయకులు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగండి, పార్టీనే మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తుంది. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలను ఆదుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. కార్యకర్తలకు 5లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ. కార్యకర్తకు కష్టమొస్తే మొదట స్పందించేది తెలుగుదేశం పార్టీ. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలకు అండగా నిలబడింది తెలుగుదేశం. అనంతపురంలో ఫ్యాక్షన్ లో చనిపోయిన కార్యకర్తల కుటుంబసభ్యులు అటువైపు వెళ్లకూడదని చంద్రబాబుగారు ఎన్టీఆర్ మోడల్ స్కూలు ఏర్పాటుచేశారు. వారికి తండ్రిగా నిలబడటం నా బాధ్యత అని చెప్పారు. యువగళం పాదయాత్రలో వారి కష్టాలు నేరుగా చూశాను. చంద్రబాబు సాయాన్ని ఆ పిల్లలు ఇప్పటికీ మర్చిపోవడం లేదు. అలాంటి కార్యకర్తలను ఆదుకోవడానికి, వారు సొంత కాళ్లపై నిలబడేందుకు పార్టీ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఆరు శాసనాలు కీలకమైనవి. నా తెలుగు కుటుంబం సాక్షిగా ఈ మహానాడు వేదికపై ఆరుశాసనాలను ప్రతిపాదిస్తున్నాను, ఈ ఆరుశాసనాలను బలపర్చాల్సిందిగా యువనేత లోకేష్ కోరారు.








# మహానాడు చిత్రాలు























# అభివృద్ధికి కేరాఫ్ ఏపీ

## దేశానికి ఆదర్శంగా నిలిచాం
## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**కడప బ్యూరో -మేజర్‌న్యూస్**

స్వాతంత్రం వచ్చిన తర్వాత 78 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో రాబోయే 22 ఏళ్లలో అంతకుమించి రెట్టింపు అభివృద్ధి జరగబోతోంది. 2025 మహానాడు ఒక చరిత్ర తిరగరాయబోతోంది. మంత్రి లోకేష్ ఆరు శాసనాలతో ఒక బ్లూ ప్రింట్ విడుదల చేస్తారు. నేరస్థులు ఎక్కడున్నా వదిలిపెట్టే సమస్య లేదు. నదుల అనుసంధానం, పోలవరం పూర్తి చేసి జలహారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరిచ్చి తెలుగు ప్రజల రుణం తీర్చేలా తీర్మానం చేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు నాంది పలుకుతాం. రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు వంటివి చేసి ప్రపంచంలోనే లాజిస్టిక్ కాస్ట్ తగ్గేలా మన ఆలోచనలు ఉంటాయి. ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్ లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ తయారుచేస్తే మనం స్వర్ణాంధ్ర 2047 తెచ్చాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరి ఆదాయం రూ. 55 లక్షలు ఉండేలా కార్యక్రమం రూపకల్పన చేశాం. ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరగాలి. 2047 నాటికి జీరో పావర్టీ సాధించి దేశానికి ఒక దశదిశ నిర్దేశిస్తాం. ఆ తర్వాత పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి శ్రీకారం చుడతాం. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటం మన విధానం. రాబోయే పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితినే కాదు మనం అనుకున్న విధానాలు అమలు చేసి వ్యవస్థనుగాడిలో పెట్టే బాధ్యత నాది. ప్రపంచంలోనే తెలుగు జాతి నెంబర్ వన్ గా చేసే బాధ్యత మనందరిదీ. చరిత్ర ఒకసారి చూస్తే కొన్ని కీలక అంశాలపై అందరికీ అవగాహన ఉండాలి. రాజకీయ అవినీతిని ప్రజలు పట్టించుకోరనేది అపోహ మాత్రమే. అవినీతిపై టీడీపీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుంది. నాలుగు దశాబ్దాల ప్రయాణంలో అవినీతిపై రాజకీయ లేని పోరాటం చేసిన పార్టీ టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో 1984లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటం చేసింది టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో రాజా ఆఫ్ కరెప్షన్ అనే పేరుతో లక్షల కోట్ల అవినీతిపై టీడీపీ చేసిన పోరాటం నిజమని సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అదే మన విశ్వసనీయత. వాస్తవాలతో అవినీతిపై పోరాడిన పార్టీ టీడీపీ. హైదరాబాద్ లో ఔటర్ రింగ్ రోడ్డు, వ్యాన్ పిక్, హిందూ, లేపాక్షి భూములపై పోరాడాం. ఓబుళాపురం అక్రమ మైనింగ్ పై మనం చేసిన ఉద్యమం నాడు దేశంలోనే ఒక సంచలనం. ఓబుళాపురం అక్రమాలు నిజమని పదేళ్ల తర్వాత కోర్టులు గుర్తించి శిక్షలు వేశాయి. మన ప్రతి పోరాట ఫలితం నేడు కళ్లముందు కనపడుతోంది.

### విధ్వంస పాలకులను ప్రజలు తరిమికొట్టారు

గతంలో ప్రభుత్వాలు చేసిన అవినీతి ఒక ఎత్తయితే వైసీపీ చేసిన అవినీతి ఒక ఎత్తు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలకుల స్కాములు లెక్కబెడుతున్నాం. విచారణకు ఆదేశాలిచ్చాం. ఎవరు అవినీతి చేసినా కక్కించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతి పాలకులను ప్రజలు తరిమేశారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యత మనకిచ్చారు. ప్రజా సంపద దోచిన వారిని, గాడి తప్పిన నేతలను, అధికారులను ఉపేక్షించం. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు. మనం అధికారంలోకి వచ్చి ఏడాదయింది. ఏడాది క్రితం రాష్ట్రమంతటా సంక్షోభం. ప్రజలిచ్చిన అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించాం. కేంద్ర సహకారంతో ఒక్కో ఇటుక పేర్చుతున్నాం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. 2024లో వైసీపీని ను చిత్తుచిత్తుగా ఓడించాక ఏపీ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ప్రజల్లో అశాంతి పోయింది. ఎవరు ఏం చేస్తారో అనే అలజడి పోయింది. చీకటి తొలగి, భవిష్యత్ పై ఆశలు పెరిగాయి. ఓట్లేసి గెలిపించిన ప్రజల జీవితాలు బాగుచేస్తాం.

### ప్రతి ఒక్కరికీ సంక్షేమం

రోడ్లు, మౌలిక సదుపాయాలు, వ్యాపారాలు, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగాలు, నోటిఫికేషన్లతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 64 లక్షల మందికి రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలు పింఛను ఇచ్చే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఏటా రూ.33 వేల కోట్లు నేరుగా పేదల సేవలో మొదటి తారీఖున పేదలకు అదిస్తున్నాం. అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం. దీపం పథకంతో కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. ఉచిత ఇసుక, మత్సకారుల సేవలో ఆర్థిక సాయం, అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు పెంచాం. డీఎస్సీ నోటిఫికేషప్ ఇచ్చాం. స్కూళ్లు తెరిచేలోగా తల్లికి వందనం అందిస్తాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేయడం, ఏపీలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సాహించడం చేస్తున్నాం. మిరప రైతులకు ఇబ్బంది వస్తే కేంద్రంతో మాట్లాడాం. కోకో రైతులకు ఇబ్బంది వస్తే సబ్సిడీ ఇచ్చాం. సీమలో మామిడి రైతులకు ఇబ్బంది వస్తే ఆదుకుంటున్నాం. పొగాకు రైతులను ఆదుకున్నాం.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. పారిశ్రామిక వేత్తలతో నమ్మకం కల్పించి పెట్టుబడులు తెస్తున్నాం. 11 నెలల్లో 6 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులు పెట్టి 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. దీనివల్ల రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 4 లక్షల 57 వేల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయి. రూ.లక్షా 20 వేల కోట్ల బిల్లుల పెండింగ్ ఉన్నాయి. టీడీపీ మీద కక్ష గట్టి నీరు చెట్టు, నరేగా వంటి పనులకు బిల్లులు ఇవ్వలేదు. ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్ ,మన మిత్ర తెచ్చాం. ఇదో గేమ్ ఛేంజర్.

# విద్యార్థుల కొరకు వసతి గృహన్ని మంజూరు చేయండి

## మంత్రికి వినతి పత్రం అందజేసిన టిడిపి నేతలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని 5 మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లెలో విద్యార్థుల కొరకు కమ్యూనిటీ వసతి గృహన్ని మంజూరు చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. మంగళవారం వేంపల్లెలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామిని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు వసతి గృహం మంజూరు కొరకు వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలోని వేంపల్లె గ్రామంలో పెండ్లిమర్రి, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె మండలాల్లో పని చేస్తున్న ఉద్యోగులతో పాటు అయా మండలాల రైతులు, ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. వేంపల్లెలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలతో పాటు ప్రయివేటు జూని యర్ కళాశాలలు ఉన్నట్లు చెప్పారు. దీంతో ఆయా మండలాల నుండి వేంపల్లె గ్రామంలో ఉన్న కళాశాలలో విద్యార్థులకు విద్యాను అభ్యసించేం దుకు దూర ప్రాంతాల నుండి ప్రతి రోజూ విద్యార్థులు విద్యను నేర్చుకొనేం దుకు వస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. కాబట్టి ఆయా డిగ్రీ, జూని యర్ కళాశాలలో చదివే బాలికలకు, బాలురులకు ప్రత్యక వసతి గృహాల ను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు వసతి గృహ లు వేంపల్లెలో లేక పోవడం వలన చాలా మంది విద్యార్థులు చదు వును మధ్యలోనే ఆపి వేస్తున్నట్లు చెప్పారు. ఈ వినత పత్రం అందజేసిన వారిలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

# చంద్రబాబు నుండి రక్తదాత పత్రాన్ని అందుకున్న శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** కడపలో పసుపు పండుగ మంగళవారం మొదలైన మహానాడు లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ బ్లడ్ డొనేషన్ క్యాంపులో మొట్టమొదటిసారిగా టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి రత్నదాతగా రక్త దానం చేసి, రక్తదాతగా గుర్తింపు పొందారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు గుర్తింపు పత్రాన్ని వేదికపై శ్రీనివాస రెడ్డికి అందించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని, ప్రతి కార్యకర్త రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా నిలవాలని ఆయన కార్యకర్తలకు సూచిం చారు. సేవ ద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని, సేవా తృప్తి సంతృ ప్తి కలుగుతుందని చెప్పారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తుల ప్రాణాలను కాపాడిన ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. రక్త దానం చేయడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని, అపోహలు విడనాడి యువత రక్తదానం చేయాలన్నారు.




## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**కడప టౌన్, మేజర్ న్యూస్:** అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని హిమ వర్షిణి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుండ్లకొండ రవి అన్నారు. మంగళవారం ఎర్రగుంట్ల వాస్తవ్యులు కీ.శే ఎర్రం రెడ్డి రామ్మోహన్ రెడ్డి కుమార్తె, ఏపీఎస్ఆర్టీసీ కడప డిపో ఉమెన్ కానిస్టేబుల్ వీర శ్వేతా రెడ్డి జన్మదినం సందర్భంగా వీరి తల్లి ఎర్రం రెడ్డి సూర్య లక్ష్మీదేవి హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నేహాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు అన్న దానం నిర్వహించారు. అలాగే మరో గుప్తదాత అభ్యర్థన మేరకు జిల్లా పరిషత్ దగ్గర ఉండే ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు అన్నదానం నిర్వహించారు. ఈ రెండు ఆశ్రమాలలో నిరాశ్రయులకు, వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. అన్దానం చేసిన నిర్వాహకులకు విమర్శిని ఫౌండేషన్ ప్రతినిధులు, నిరాశ్రయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోహిమ వర్షిణి ఫౌండేషన్ సేవామూర్తులు రెడ్డి లక్ష్మణ్, పుట్టా పురుషోత్తం, వెంకట సురేష్ బాబు, దామోదర్, ఎలక్ట్రిషన్ మధు, బద్రి, ప్రేమాలయ ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాల పూర్వ వైభవం పొందేలా కృషి చేస్తాం

### సరస్వతి విద్యా మందిరం పూర్వ విద్యార్థులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వై.యం.ఆర్ కాలనీలోని సరస్వతీ విద్యా మందిరం పూర్వ వైభవం పొందేలా కృషి చేస్తామని పాఠశాల పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాల 2008-09 సంవత్సరము చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ కలుసుకొని, పాఠశాల యొక్క ఘన కీర్తిని ప్రజలలోకి తీసుకెళ్లి, పాఠశాల పూర్వ వైభవం పొందేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలలోని వారి వారి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారికి చదువు చెప్పి, జ్ఞానం బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని సన్మానించి, ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీజేపీ జిల్లా నాయకులు ఎల్లారెడ్డి, ఆచార్యులు గుంటమయ్య, సాదక్ బాష, వెంకటయ్య, అమీర్, రమణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశానన్నకు వెళ్లే దారిని కల్పించండి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లేపల్లి ఎస్సీ కాలనీలో స్మశానకు వెళ్లే దారిని ఏర్పాటు చేయాలని తెలుగుదేశం నాయకులు రాష్ట్ర కాపు నాయకుడు రాష్ట్ర మానవ హక్కుల అసోసియేషన్ చైర్మన్ సెగినేని పోతులూరయ్య దృష్టికి మల్లేపల్లి దళిత నాయకులు తీసుకురాగా ఆయన మంగళవారం స్మశానం కి వెళ్లే దారిని పరిశీలించారు. ఈ సమస్యను మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లి స్మశానముకు దారి ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ కాలని కి చెందిన తెలుగుదేశం నాయకులు అమృతయ్య జయచంద్ర చిన్న సంటేయ్య ఎల్లయ్య సుధాకర్ జమకాయల పుల్లయ్య మరియు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు జరగబోయే మోడల్ డీఎస్సీ పరీక్షను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేడు అనగా బుధవారం డీఎస్సీ మోడల్ పరీక్షను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుముడియం చిన్ని పిలుపునిచ్చారు. మంగళవారం బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్‌లతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూనేడు బుధవారం జిల్లా వ్యాప్తంగా డీఎస్సీ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ మోడల్ పరీక్ష డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యా వేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు గారు నేతృత్యంలో తయారు చేయడం జరిగిందన్నారు కావున నిరుద్యోగ అభ్యర్థులు ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు రేపు ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షలలో ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు పరీక్షలు బద్వేల్ పట్టణంలోని గౌతమ్ జూనియర్ కళాశాల నందు పరీక్ష జరుగుతుందని పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9:30 గంటలకు పరీక్ష సెంటర్ కు రావాలన్నారు పరీక్ష ఎగ్జామ్ ఫీజు 50 రూపాయలు మాత్రమే చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలన్నారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8247236311, 7799506227 గల నెంబర్లను సంప్రదించాలన్నారు పరీక్ష కేవలం ఎస్ జి టి అభ్యర్థులకు మాత్రమే అభ్యర్థులు గమనించాలని వారు కోరారు.

## ఎర్రగుంట్లలో బస చేసిన కేంద్ర రాష్ట్ర మంత్రులు

### పోట్లదుర్తి టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు స్వగృహంలో బస చేసిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు
### ఆర్టిపీపి, జువారి పరిశ్రమలలో బస చేసిన ఎమ్మెల్యేలు ప్రముఖులు



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** కడప నగరంలో అతి భారీగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు టిడిపి ప్రముఖులు హాజరైనారు. టిడిపి కేంద్ర, రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ఎర్రగుంట్ల మండలం ప్రధాన అతిధ్యంగా నిలిచింది. గ్రామం పోట్లదుర్తి గ్రామంలో టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు తన స్వగృహంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, సహాయ మంత్రి చంద్ర శేఖర్ లతో పాటు , రాష్ట్ర మంత్రులు అచ్చం నాయుడు రవీంద్ర ఇతర ఎమ్మెల్యేలు ఎంపీలు ఆతిథ్యం తీసుకున్నారు. బస చేశారు. అలాగే ఆర్టీపీపి లోని ప్రధాన విఐపి అతిథి గృహంలో రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు, బస చేశారు. టిడిపి పార్టీ ప్రముఖులు మంత్రులు , ఎమ్మెల్యేలకు మండలంలోని జువారి సిమెంట్ కర్మాగారంలో అతిథి గృహము నందు బస ఏర్పాటు చేశారు. రాష్టం మంత్రివర్గం లోని మంత్రులు కేంద్ర కేబినెట్లో ఉన్న మంత్రులు ఎర్రగుంట్లకు విచ్చేయడంతో ఎర్రగుంట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా గుర్తింపు పొందిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా పోట్లదుర్తి గ్రామం లో రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర మంత్రులకు ఆతిథ్యం ఏర్పాటు చేయడం జరిగింది.

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన వాల్యూయేషన్ అధికారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వాల్యూయేషన్ అధికారిపై చర్యలు తీసుకోవాలని గంగిరెడ్డి మోక్షిత ఉన్నతాధికారులను కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వాల్యూయేషన్ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించి పాస్ అయిన తనను ఫెయిల్ చేయడంతో తాను మంచి కాలేజీలో చేరే అవకాశం కోల్పోయానని వివరించారు. తాను 2024ు 25 విద్యా సంవత్సరం 10వ తరగతి యర్రగుంట్ల బాయ్స్ హైస్కూల్ లో చదివానని, పరీక్షా ఫలితాలలో అన్ని సబ్జెక్ట్ లలో దాదాపు 80,90 మార్కులు సాధించాన తనకు సోషల్ స్టడీస్‌లో మాత్రం 21 మార్కులు మాత్రమే రావడంతో తొలుత ఫెయిల్ అయ్యాయన్నారు. కాగా నమ్మకం కోల్పోని తాను రీవాల్యుయేషన్ కి దరఖాస్తు చేయగా వారు పంపిన తన జవాబు పత్రం నఖలు ద్వారా వాల్యూయేషన్ అధికారి తప్పిదం బయటపడిందని, రీ వాల్యూయేషన్ లో తనకు సోషల్‌లో కూడా 84 మార్కులు వచ్చాయని వెరసి 10లో 537 మార్కులు వచ్చాయని వివరించారు. కాగా మొదటనే ఈ మార్కులు వచ్చివుంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనకు ఐఐటీ, మోడల్ స్కూల్, కస్తూరిభా పాఠశాలల్లో ఇంటర్మీడియట్ చదివే అవకాశం లభించేదని తెలిపారు. వాల్యూయేషన్ అధికారి తప్పిదంతో తాను ఆ అవకాశాలు కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహారించిన వాల్యూయేషన్ అధికారి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని, తనకు జరిగిన అన్యాయాన్ని పరిగణలోకి తీసుకుని తనకు మంచి ప్రభుత్వ కళాశాలలో చేరే అవకాశం కల్పించి, పేదరికంలో వున్న తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి గంగిరెడ్డి మల్లేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## జీవో 1 ని అమలు పేరుతో ఫీజుల పెంపు సరికాదు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జీవో 1ని అమలు పేరుతో ఫీజుల పెంపు సరికాదని పిటిఎల్యు రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం 2009 కి సంబంధించిన ఫీజుల వివరాలకు సంబంధించి విద్యాశాఖ అధికారులు యాజమాన్యాలతో చర్చలు సోమవారం జరిపిందన్నారు. ఆ చర్చలలో అదే విద్యా శాఖ అధికారులు రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రైవేట్ టీచర్ల యొక్క సమస్యలను కూడా పరిష్కరించాలని ఎన్నోసార్లు అధికారులను కలిసి వినతి పత్రాలను అందించినా, నేటి వరకు ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా జీవో నెంబర్ 1 అమలు పరచడం లేదని, ఈ జీఓ ద్వారా ప్రైవేట్ టీచర్లకు రావలసిన జీతం, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రూప్ ఇన్సూరెన్సు, గ్రాట్యుయటీ, సెలవులు ఇస్తామని అని ఒప్పుకున్నారని, అయితే యాజమాన్యాలు కోరుకుంటున్న ఫీజుల పెంపుదలపై ప్రభుత్వం ఆలోచించాలన్నారు. 2025ు 26 విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అన్ని పాఠశాలలు జీవో నెంబర్ 1 అమలయ్యే విధంగా చూడాలని తెలిపారు.

## రేషన్ వాహనాలను ఆపి వేయడం శోచనీయం

### వైసీపీ ప్రచార రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసే ఎండియూ వాహనాలను ఆపి వేయడం శోచనీయమని వైసీపీ ప్రచార సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలు అందరికి ఇంటి వద్దనే ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసేందుకు గత ప్రభుత్వ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఎండియూ వాహనాలను ప్రవేశ పెట్టడం జరిగిందని చెప్పారు. ఎండియూ వాహనాలు ఉండడం వలన కూలి పనులకు వెళ్లిన పేద ప్రజలకు కూడ రేషన్ బియ్యం అందేవని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎండియూ వాహనాలను రద్దు చేయడంతో పేద ప్రజలు, కూలీలు రేషన్ షాపుల వద్ద కాపలా ఉండాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. వృద్ధులకు కూడ ఇబ్బందులు లేకుండా ఉండేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చక పోవడంతో పాటు ఉన్న పథకాలను రద్దు చేయడం అన్యాయం అన్నారు. ఎండియూ వాహనాలను రద్దు చేయడంతో ఆపరేటర్లకు కూడ ఉపాధి లేకుండా పోయిందని అన్నారు. ఎండియూ వాహనాలు ఉండడం వలన నిరుద్యోగులకు కూడ ఉపాధి అవకాశాలు ఉండవని చెప్పారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
28 మే 2025

# కడప అభివృద్ధిపై కక్ష కట్టి మహానాడు జరపడమా!

### పులివెందుల కాంగ్రెస్ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం కడప అభివృద్ధిపై కక్ష కట్టి ఒక పైసా నిధులు విడుదల చేయలేదని కాని కడపలో టిడిపి మహానాడు జరపడం చూస్తే కడపకు అవమాన పరచడేమేనని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందులలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 6 హమీలను ఇచ్చి అధికారంలోకి కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చాడని చెప్పారు. ఇచ్చిన హమీలను ఎడాది కావస్తున్నా అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. కడప అంటే చంద్రబాబుకు పడదని అలాంటి కడప గడపలో మహానాడు నిర్వహించడం సిగ్గు లేదన్నారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై కూడ దృష్టి పెట్టక పోవడంతో పాటు కేంద్ర వద్ద స్టీల్ ప్లాంట్ పై చర్చిఓచలేదని చెప్పారు. మహానాడు లో 6 హమీలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రన్న కడపలో మహానాడు ఎందుకు నిర్వహిస్తున్నాడో ప్రజలకు ఎవరికి అర్థం కావడం లేదని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయమంటే మహానాడుకు దుబారాగా డబ్బులను ఖర్చు చేయడం జరుగుతున్నదని చెప్పారు. పార్టీ మహానాడుకు జిల్లాలోని అధికార వ్యవస్థ అంతా అక్కడే విధులు నిర్వహించడం శోచనీయమన్నారు. ప్రజలకు ఏమి చేశావని కడపలో మహానాడు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కడపకు వచ్చిన పరిశ్రమలను తరలీస్తున్నారని చెప్పారు. మహిళాలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం కూడ ఇంత వరకు అమలు కాలేదని చెప్పారు. రైతులకు ఇచ్చే రైతు భరోసా, అమ్మబడి, ప్రతి మహిళకు 1500, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, ఎడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వలేదని చెప్పారు. వేంపల్లె లో రోడ్లు పరిస్థితి చాలా అధ్వానంగా మారింది. కూటమి నాయకులు వస్తారు పనులకు టెంకాయలు కొట్టుతారు వెళ్లి పోతారు. పనులు మాత్రం జరగవన్నారు. వేంపల్లె పంచాయతీ పరిధిలో కూడ పారిశుధ్యం చాలా అధ్వానంగా ఉందన్నారు. కడపకు ఏమీ చేశావని 5 లక్షలు జనాలతో మహానాడు నిర్వహిస్తున్నావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు భజన కొట్టడం తప్పా ఏమీ లేదన్నారు. ఓట్లు వేసిన ప్రజల కోసం పాటు పడకుండా కూటమి నాయకుల కోసం పాటు పడడం దుర్మార్గమన్నారు. పులి వెందులలో స్టేడియం పనులు పూర్తి అయిన ఇంత వరకు కూటమి నేతలు ఒక మ్యాచ్ కూడ ఆడిచలేదని దుయ్యబట్టారు. కడప పైన సవతి ప్రేమ చాలించి కన్న తల్లి ప్రేమ చూపించాలని లేని పక్షంలో పిసిసి ఛీఫ్ షర్మిలారెడ్డి సహకా రంతో పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, డిసిసి అద్యక్షురాలు విజయజ్యోతి ఆధ్వర్యంలో టిడిపి అఫిసులను ముట్టడి చేస్తామని ధ్రువకుమార్ రెడ్డి హెచ్చరించారు.

# దోమల నివారణకే స్ప్రేయింగ్

### మలేరియా సబ్ యూనిట్ అధికారి మురళి



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** దోమల నివారణకు ఎసిఎం ద్రావణాన్ని ఇంటింటికీ పిచికారీ చేయిస్తున్నామని మలేరియా సబ్ యూనిట్ అధికారి మురళి తెలిపారు. జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు మండలంలోని శివాలపల్లి పంచాయతీలో చేపడుతున్న స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పర్యవేక్షించారు.ప్రతి ఇంటిలో ఏ మేరకు దోమల మందు పిచికారీ చేస్తున్నారు, స్ప్రే చేస్తున్న తీరు, వినియోగించిన ఎసిఎం ద్రావణం మోతాదును స్వయంగా పరిశీలించారు.గ్రామంలో ఉన్న ఇళ్లన్నింటికీ స్ప్రేయింగ్ పూర్తి చేయాలని ఆయన చెప్పారు. పిచికారీ జరిగినట్లుగా సూచించే మార్కింగ్‌ను తప్పనిసరిగా ఇంటికి వేయాలన్నారు.ప్రజలు సహకరించి వినియోగించుకోవాలని తద్వారా దోమల వ్యాప్తి తగ్గి జ్వరాలు ప్రబలకుండా ఉంటాయని తెలియజేశారు. అంతేకాకుండా ఫ్రైడే డ్రై డే లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపెర్వైజర్ సుబ్బారామయ్య ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు దోమలు వృద్ధి చేందే ప్రదేశాలు,దోమల నివారణ,దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పై వారికీ అవగాహనా కల్పించారు.ప్రతి ఒక్కరూ దోమలు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు.ఈ కార్యక్రమాలలో ఏఎన్ఎం నాగమణి,ఆశా కార్యకర్త లక్ష్మదేవి పాల్గొన్నారు.

# హైవే రోడ్డు పనుల వల్ల పగిలిన మంచినీటి పైపులు

### తక్షణమే స్పందించిన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు కృష్ణపట్నం హైవే రోడ్ల పనుల్లో భాగంగాతొట్టిగారిపల్లి దగ్గర నేషనల్ హైవే రోడ్డుపనులు చేయు వారు బ్రహ్మ సాగర్ నుంచి బద్వేల్ మున్సిపాలిటీకి వచ్చే మంచినీటిపైప్ లైన్ ను హైవే రోడ్డు నిర్మాణం చేసే కార్మికులు వల్ల పగిలిపోవడంతో వృధాగా పోతున్న నీటిని గమనించి స్థానికులుమున్సిపాలిటీ అధికారులకు తెలియచేయడంతో వెంటనే స్పందించి మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను సి బ్బంది వృధాగా పోతున్న నేలను కట్టడి చేసి పైపులకు మరమ్మతులు చేసారు.

# పసుపు పండుగ మహానాడుకు తరలి రండి.

### గడపగడపకు వెళ్లి పిలుపునిచ్చిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని స్థానిక బెతేల్ చర్చ్ సమీప ఏరియాలలో మంగళవారం రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా మరియు తెదేపా నాయకులు కంభల్లే. గంగాధర్ రెడ్డి, షేక్.ఖాసీం వల్లి కలిసి పురవిధుల్లోని ప్రజలను మహానాడు కార్యక్రమానికి తరలి రావాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని, కడప నగరంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ అందిస్తున్నటువంటి పథకాల గురించి వివరిస్తూ, ప్రతి ఇంటి నుండి తరలిరావాలని ప్రజలను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో రమిజా, శామీర్, సమద్, నజీర్,జోష్ తదితరులు పాల్గొన్నారు

# కథల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల గ్రంధాలయంలో లైబ్రేరియన్ ఆఫ్రిది, జెవివి నాయకులు దాదా పీర్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో మంగళవారం విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమకు వచ్చిన కథలు చెప్పారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ ఆఫ్రిది మాట్లాడుతూ విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు కథల పోటీలు నిర్వహించామన్నారు. సమ్మర్ క్యాంపు చివరి రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆఫ్రిది తెలిపారు. గురువారం డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. కథల పోటీలలో మోక్షిత, నసిమూన్, మాహి, హిమని తదితరులు పాల్గొని తమ ప్రతిభను చూపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు ఖదీర్, రంగనాయకులు, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ విగ్రహాల చుట్టూ తెలుగుదేశం పార్టీ తోరణాలు జెండాలు తొలగించాలి

### అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి
### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మనోభావాలు దెబ్బతీసే వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలి
### డిఎస్పి, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన వైసీపీ నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** ప్రజల ఆరాధ్య దైవం అయిన వైయస్ఆర్ విగ్రహాలు కనపడకుండా పచ్చ తోరణాలతో టీడీపీ శ్రేణుల దుశ్చర్య పాల్పడుతున్నారని, విగ్రహాలు కనపడకుండా ఉన్న తోరణాలను అధికారులు వెంటనే తొలగించాలని డీఎస్పీ, మునిసిపల్ కమిషనర్‌ని కలిసి వైసీపీ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పత్రిక ముఖంగా వారు తెలియజేస్తూ కడప పట్టణంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని సాకుగా చూపుతూ తెలుగుదేశం పార్టీశ్రేణులు పులివెందుల ప్రాంతంలో విచ్చలవిడిగా జెండాలు, తోరణాలు కడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు, దివంగత నేత పులివెందుల ప్రజలు ఆరాధ్య దైవంగా భావించేమాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల చుట్టూ నీచ రాజకీయాలకు తెరలేపుతూ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పసుపు తోరణాలు జెండాలు ఏర్పాటు చేసి వైఎస్సార్ విగ్రహాలు కనిపించకుండా చేసి పులివెందుల ప్రజల, వైఎస్సార్ అభిమానుల, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ప్రవర్తిస్తున్నారు, ఈ దుశ్చర్యల వలన ప్రజలు, పార్టీ శ్రేణులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు.,కావున పులివెందుల ప్రాంతం లో వైఎస్సార్ విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేసిన జెండాలను, తోరణాలను వెంటనే తొలగించి ఆహ్లాద వాతావరణానికి నాంది పలకాలని డీఎస్పీ ని, మునిసిపల్ అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ ఛైర్మెన్ రసూల్,పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసిపి సీనియర్ నాయకులు కోడి రమణ ఇతర వైసీపీ నాయకులు హరి, జహీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆస నాల ద్వారా ఆరోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు

### ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించు కోవచ్చు..!
### బద్వేల్ మున్సిపల్ మేనేజర్ హరినాథ్ రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి .




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 ప్రచారంలో భాగంగా మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డిసూచనల మేరకు పురపాలక కార్యాలయం వద్ద మంగళవారం యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. .ఈ సందర్భంగా మేనేజర్ హరినాథ్ మరియు మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం, అంతిమంగా ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికిసహాయపడుతుందన్నారు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి ఆసనాలు వేయడం వల్ల పని ఒత్తిడి కూడా తగ్గి మెదడు ప్రశాంతంగా పనిచేస్తున్నాను. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో సెల్ ఫోన్ లకు బానిస అవుతున్నాముఅలాగే యోగాను కూడా అలవర్చుకొని ప్రతి దినం చేయడం వల్ల ఆరోగ్యా కరముగా ఉంటామన్నారు. అనంతరం యోగా ఆంధ్రాను కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ సిబ్బంది బ్యానర్ తో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఆఫీసు సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అలుపెరగని శ్రామికుడు చంద్రబాబు: పల్లా శ్రీనివాసరావు



కడప ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లవచ్చని పేర్కొన్నారు. "అలుపెరగని శ్రామికుడు చంద్రబాబు. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారు. కార్యకర్తలకు ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుంది. యువగళం ద్వారా పార్టీకి లోకేశ్ కొత్త శక్తి ఇచ్చారు. చంద్రబాబు, లోకేశ్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలి" అని పల్లా పిలుపునిచ్చారు.

**మన రాజకీయ ప్రత్యర్థి జిత్తులమారి నక్క : వర్ల రామయ్య**

గత ప్రభుత్వం మన అధినేత చంద్రబాబుపై దొంగకేసులు పెట్టిందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య అన్నారు. మహానాడులో నివేదికను ప్రవేశపెట్టిన ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలు గత ప్రభుత్వం నొక్కిందన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన నాటి పోలీసు వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. ఆ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. చంద్రబాబును అరెస్టు చేస్తే దేశ విదేశాల్లో నిరసనలు పెల్లుబికాయని అన్నారు. జగన్ తలరాతను రాష్ట్ర ప్రజలు తిరగరాశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు.

**టీడీపీ జెండా.. తెలుగు జాతికి అండ: అచ్చెన్నాయుడు**

పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు.

**భోజనం మెనూ అదుర్స్..**

కడప మహానాడుకు వివిధ ప్రాంతాల్లోని తెలుగుదేశం పార్టీ అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో వారికి పసందైన విందు భోజనాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మహానాడుకు ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా.. తెలంగాణతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు వారు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఆంధ్రా, రాయలసీమ, తెలంగాణలకు చెందిన ప్రత్యేక వంటకాలను రుచి చూపించనున్నారు. ఇక చాలాకాలం అనంతరం మహానాడులో మాంసాహారం సైతం వడ్డించారు. మొదటి రెండు రోజులు రెండు లక్షల మందికిపైగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. అలాగే మహానాడు బహిరంగ సభ ముగింపు రోజు.. అంటే గురువారం బహిరంగ సభకు భారీగా కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో మహానాడు ప్రాంగణంలో రెండు లక్షల మందికి ఆహారం అందిస్తూనే.. బయట నలుదిక్కులా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయనున్నారు. వాటిలో సుమారు మూడు లక్షల మందికి భోజనాలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.












# మహానాడులో ఉక్కు పరిశ్రమపై ప్రకటన చేయాలి

## పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడపలో నిర్వహిస్తున్న మహానాడులో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ప్రకటన చేయాలని పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విభజన సందర్భంగా కడపలో సెల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని అప్పటి యూపీఏ ప్రభుత్వం చట్టంలో పొందించారన్నారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ అప్పట్లో అధికారంలోకి రాలేదన్నారు. విభజన సందర్భంగా అప్పటి ప్రతిపక్ష బిజెపి తాము అధికారంలోకి రాగానే ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు ఆంధ్ర ప్రదేశ్ కు పది సంవత్సరాలపాటు పాటు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటులో హామీ ఇచ్చారన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయినా అటు ఉక్కు పరిశ్రమ ఇటు ప్రత్యేక హోదా లేదన్నారు. 2014 లో టిడిపి, 2019లో వైసిపి అధికారం చేపట్టినా విభజన అంశాలను పూర్తిగా విస్మరించారన్నారు. ఆ రెండు పార్టీలు మోదీ చేతిలో కీలుబొమ్మలుగా తయారయ్యాయని విమర్శించారు. ప్రస్తుతము కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. 11 నెలలు కావస్తున్నా ఇంతవరకు ఉక్కు ప్రస్తావన లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 11 ఏళ్ళు పూర్తవుతున్న అభివృద్ధిలో శూన్యం అన్నారు. కానీ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మహానాడు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా మహానాడులో కడప ఉక్కు పరిశ్రమపై స్పష్టమైన ప్రకటన చేయాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

# పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత దేశ మొదటి ప్రధాని, గొప్ప విశ్వదార్శి నేత, చిల్డ్రన్ ఫ్రెండ్ అయిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంల నివాళుల కార్యక్రమం ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి ఆదేశాల మేరకు డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు. పండిట్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ నెహ్రూ గారి ప్రజాస్వామ్య విలువలు, శాస్త్రీయ అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం అందించిన సేవలు ఈ దేశానికి అమూల్యమైనవని గుర్తు చేశారు. నెహ్రూ గారి ఆలోచనలు ఈనాటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# నేడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నేడు మెగా మోడల్ డీఎస్సీ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు పరీక్షల సద్వినియోగం చేసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ జమ్మలమడుగు లో ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా మోడల్ డీఎస్సీ పరీక్షలు ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు నేతృత్వంలో తయారు చేయడం జరుగుతుందన్నారు. కావున నిరుద్యోగ అభ్యర్థులు ఈ పరీక్షను సద్విని చేసుకోవాలని పిలుపునిస్తున్నామన్నారు. రేపు ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షల్లో ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పరీక్షలు జమ్మలమడుగు ఎస్పీ డిగ్రీ కాలేజ్ నందు పరీక్ష కేంద్రం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంప్రదించాల్సిన నెంబర్ 9912758515, 8886898483 నెంబర్ల ను సంప్రదించాలని అన్నారు. పరీక్ష కేవలం ఎస్‌జిటి అభ్యర్థులకు మాత్రమేనని అభ్యర్థులు గమనించాలని కోరారు. పరీక్ష ఎంట్రీ ఫీజు 50 రూపాయలు చెల్లించి పరీక్ష రాయాలని తెలిపారు.

# పదో తరగతి పబ్లిక్ పరీక్ష పత్రాల వాల్యూషన్లో దొర్లిన తప్పిదాలు

**పదవ తరగతి రీవాల్యుషన్లో సోషియల్ సబ్జెక్టులో 84 మార్కులు సాధించిన విద్యార్థి**
**పదవ తరగతి పరీక్షల పత్రాల వ్యాల్యూషన్ లో తప్పిదం వల్ల అవకాశాలు కోల్పోయిన విద్యార్థి..**
**ప్రభుత్వ స్పందించి తమకు అవకాశాలు కల్పించాలని కోరుతున్న విద్యార్థి గంగిరెడ్డి మోక్షిత**

**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని నివాసం ఉంటున్న గంగిరెడ్డి మోక్షిత అనే విద్యార్థిని పదవ తరగతి పరీక్ష రీవాల్యూషన్ లో సోషల్ సబ్జెక్టులో 84 మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందారు. పదో తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత పరీక్ష పత్రాల వాల్యూషన్లో అక్కడి ఉపాధ్యాయులు చేసిన తప్పిదాలు వల్ల విద్యార్థిని గంగిరెడ్డి మోక్షిత పొందాల్సిన ప్రభుత్వ అవకాశాలను కోల్పోయింది. అప్పుడు తనకు సోషల్ సబ్జెక్టులో కేవలం 21 మార్కులు మాత్రమే వచ్చాయి. తాను బాగా రాశారని, తెలిసి మరళ తల్లిదండ్రుల ప్రోత్సాహముతో రీవాల్యూషన్ కు దరఖాస్తు చేసింది. సోషల్ సబ్జెక్టులో 84 మార్కులు సాధించి మొత్తం 532 మార్కులతో విజయం సాధించి ఉత్తీర్ణత సాధించింది. అయితే అప్పటికే ఆమె పొందాల్సిన ట్రిబుల్ ఐటీ, ఏపీ మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో అడ్మిషన్లు అయిపోయినవి. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తనకు అవకాశం కల్పించాలని తాను తప్పిదం చేయలేదని కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులు తమకు అవకాశాలు కోల్పోయానని విద్యార్థిని గంగిరెడ్డి మోక్షిత వాపోయారు. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గంగిరెడ్డి మోక్షిత పదవ తరగతి పరీక్ష రాసింది. అయితే పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తెలుగు సబ్జెక్టుల 96, ఇంగ్లీష్ సబ్జెక్టుల 84 ,హిందీ సబ్జెక్టులో 82, గణిత శాస్త్రంలో 93, సైన్స్ లో 98, సోషల్ లో 21 మార్కులు సాధించంది. కానీ సోషల్ సబ్జెక్టు తాను బాగా రాశానని రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసుకోంది. తాను రాసిన పరీక్ష సోషల్ సబ్జెక్టును సంబంధించి మొదటి, మూడు పేపర్లు ఉపాధ్యాయులు ఆలస్యం చేశారు .నాలుగో పేపరు వ్యాల్యూషన్ చేయలేదు. దీంతో తమకు 21 మార్కులు వచ్చాయి. రీవాల్యుషల్ పెట్టుకోవడం వలన మరళ పరీక్ష పత్రాలను రుద్దడంతో 84 మార్కులు వచ్చాయని ఆ విద్యార్థిని ప్రస్తుతం ఆ విద్యార్థినికి 532 మార్కులు వచ్చాయి కానీ అప్పటికే ట్రిబుల్ ఐటీ ఏపీ మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో అడ్మిషన్లు అయిపోయినవి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఉపాధ్యాయులు చేసిన తప్పిదాల వల్ల తమకు పొందాల్సిన అవకాశాలు దూరమైనవని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ లు స్పందించి విద్యార్థి కోల్పోయిన ట్రిబుల్ ఐటీ, ఏపీ మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో అవకాశాలు కల్పించ వలసినదిగా ఆ విద్యార్థి తల్లిదండ్రులు కోరారు.



# నెహ్రూ గొప్ప దేశ భక్తుడుతో పాటు నవభారత నిర్మాత



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గొప్ప దేశభక్తుడుతో పాటు నవభారత నిర్మాత అని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, భారత రత్ననైనా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 61వ వర్ధంతిని, కందుకూరి వీరేశలింగం పంతులు 106వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాళ్ళుకు ఘనంగా తులసిరెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగర్భ శ్రీమంతుడు, ఉన్నత విద్యావంతుడు అయినప్పటికీ గాంధీజీ పిలుపు మేరకు నెహ్రూ స్వాతంత్ర్య ఉద్యమంలో దూకి సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని చెప్పారు. 9 సార్లు జైలుకు వెళ్లి 9 సంవత్సరాలు దుర్భర జైలు జీవితాన్ని నెహ్రూ గడిపినట్లు చెప్పారు. జైలులో ఉన్నప్పుడే తండ్రి, తల్లి, భార్య చనిపోయారని చెప్పారు. జైలులో ఉన్నప్పుడే గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, ది ఆటోగ్రాఫీ, డిస్కవరి ఆఫ్ ఇండియా అనబడే మూడు విశిష్టమైన గ్రంథాలను వ్రాసినట్లు చెప్పారు. ఎఐసిసి అధ్యక్షులుగా 6 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేశారని చెప్పారు. 17 సంవత్సరాలు దేశ ప్రధానిగా నవ భారత నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను, కర్మాగారాలను ఆధునిక దేవాలయాలుగా వర్ణించారని చెప్పారు. నెహ్రూ ప్రతిష్టను తగ్గించాలని కొందరు బిజెపి నాయకులు ప్రయత్నించడం దురదృష్టకరం అన్నారు. కందుకూరి వీరేశలింగం కూడ గొప్ప సంఘ సంస్కర్త, స్త్రీ జనోద్ధారకుడు, తెలుగు భాషోద్ధారకుడని తులసి రెడ్డి కీర్తించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్, అడ్వకేట్ బాలిరెడ్డి, పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వెంకటేష్,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమా రాజా, వేమయ్య, నాగరాజు, రమణ, వినయ్, తిరుపాల్ రెడ్డి, దేవత నాగరాజు పాల్గొన్నారు.

# మండల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పోరాటాలు నిర్వహిస్తాం

## ఘనంగా సిపిఐ కలసపాడు మండల 3 వ మహాసభ

**కలసపాడు మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కలసపాడు మండల మూడవ మహాసభ గుడిమే సునీల్ అధ్యక్షతన సమావేశం మంగళవారం చిత్త మనోహర్ రెడ్డి కళ్యాణ మండపం నందు జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ వర్గ సభ్యులు. వి. వీరశేఖర్. మాట్లాడుతూ నిత్యం కరువు. కాటకాలతో తల్లఢిల్లుతున్న బద్వేల్ నియోజకవర్గం ప్రజలకు ప్రాణపదమైన తెలుగుగంగ బ్రహ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి వ్యవసాయానికి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ నిర్విరామంగా పోరాటాలు నిర్వహించిందన్నారు. పోలీస్ కేసులు ఎదుర్కొని జైలు జీవితాలు గడిపినటువంటి చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదే అని ఆయన తెలిపారు. కడప జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజ నిక్షేపాలు ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే 100 సంవత్సరాలకు సరిపడా ముడి సరుకు అందుబాటులో ఉన్నదని ప్రభుత్వం నివేదికలే స్పష్టం చేస్తున్నాయని ప్రత్యక్షంగా 25 వేల మందికి పరోక్షంగా 1 లక్ష మందికి ఉద్యోగ. ఉపాధి. అవకాశాలు కల్పించే నిరుద్యోగ వరప్రసాదిని అయిన కడప ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సాధించేందుకై దశలవారి పోరాటాలు చేస్తామని మండలంలోని రా చెరువును మినీ రిజర్వాయర్ గా చేసి మండల ప్రాంత రైతాంగానికి సాగు తాగునీరు ఇవ్వాలని అదేవిధంగా మండల




కేంద్రంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని సగలేదు బ్రిడ్జి నూతనంగా నిర్మించాలని మండల సమగ్ర అభివృద్ధి కోసం 500 కోట్ల నిదుర కేటాయించాలని మహాసభ లో తీర్మానం చేశారుపేద. బడుగు. దళిత. బలహీన వర్గాల ప్రజలకు ఎర్రజెండా ఎప్పటికీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ ఏరియా సహాయ కార్యదర్శి ఎస్. మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్, రవికుమార్ బాలు, పివి రమణ, పెంచలయ్య మండల కార్యదర్శి గుడిమెసునీల్, నాయకులు నారాయణ, అహ్మద్ భాషా, రాయప్ప, రమణారెడ్డి షరీఫ్ చిన్నప్ప ఆదిలక్ష్మి ప్రజలు పాల్గొన్నారు

## యోగ చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిది



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ కార్యాలయ నందు 11 వ అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందికి యోగాంధ్ర కార్యక్రమం గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ పల్లా మహేష్ సచివాల సిబ్బందికి యోగా ఆసనాల పైన అవగాహన కల్పించడం జరిగినది.తరువాత ఈ ట్రైనింగ్ పొందిన సచివాల సిబ్బంది వారి యొక్క సచివాలయ పరిధిలో గ్రామాలలో యోగాంధ్రలో భాగంగా యోగా పైన అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు అలాగే యోగ పైన అవగాహన కొరకు ప్రతి ఒక్కరు గ్రామాలలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి.మల్లికార్జున రావు, ఇన్చార్జి విస్తరణ అధికారి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు ,సచివాల సిబ్బంది ,మెడికల్ సిబ్బంది, హౌసింగ్ డిపార్ట్మెంట్ సిబ్బంది సభ్యులు, ఉపాధి హామీ సభ్యులు, ఇతరులు పాల్గొనడం జరిగినది.

## జీవితంలో యోగ భాగం కావాలి

### మండలాలలో యోగా శిక్షణా తరగతులు

**కడప - మేజర్‌న్యూస్:** ఆరోగ్య పరిరక్షణను పెంపొందించేందుకు దైనందిన జీవితంలో యోగ భాగం కావాలని పలువురు యోగా శిక్షకులు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని బి కోడూరు, బద్వేలు, గోపవరం, వీరపు నాయన పల్లి, పులివెందుల, బి మఠం, చెన్నూరు, దువ్వూరు, జమ్మలమడుగు, కమలాపురం, కాజీపేట, ముద్దనూరు, మైదుకూరు, పెద్దముడియం, సింహాద్రిపురం, వియన్ పల్లి,వేముల, ఒంటిమిట్ట, ఎర్రగుంట్ల, పోరుమామిళ్ల మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు.అలాగే వివిధ మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు యోగ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆరుబయట ప్రాంగణాల్లో సూర్య నమస్కారాలు యోగ ఆసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం

### ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి



**యర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్స వం పురస్కరించుకొని ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో సచివాలయ ఉద్యోగులతో కలిసి మార్కెట్ యార్డు ఆవరణలో యోగాసనాలు కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ శేషఫణి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ అభ్యసించి మానసిక ఒత్తిడులను దూరం పోవడంతో పాటు ఆరోగ్య దాయకంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రజల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన యోగా శిక్షణ కార్యక్రమంలో ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.

## ఒత్తిడి నుండి ఉపశమనానికి యోగానే మార్గం

### మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఒత్తిడి నుండి ఉపశమనానికి మరియు మానసిక ఉల్లాసానికి యోగా కార్యక్రమాలు దోహదపడతాయని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ రాముడు యోగా గురువు వెంకట రామిరెడ్డి తో కలిసి స్థానిక వై.యస్.ఆర్.మెమోరియల్ పార్క్ నందు వార్డు సచివాలయ సిబ్బంది కి మరియు పురపాలక నీటి సరఫరా సిబ్బందికి యోగా గురించి తెలియ చేస్తూ యోగా శిక్షణా కార్యక్రమాలు అనంతరం సిబ్బంది చేత యోగా ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ యోగ అభ్యసనం చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం, ఏకాగ్రత ఒత్తిడిని ఎదుర్కొనే శక్తి సాధించడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** బుధవారం స్థానిక పాత మార్కెట్ ఆంజనేయ స్వామి ఆలయము నందు నాయి బ్రాహ్మణ సంఘ సమావేశం నిర్వహించి నూతన కార్యనిర్వహణ వర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంఘాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేసి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అందరిని కలుపుకొని పోయి సంఘ అభివృద్ధికి పాటుపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పట్నం రామ్మోహన్, ఉపాధ్యక్షుడు బోనాల మహేష్ ఇతర కార్యవర్గ సభ్యులను పుట్టపర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ నూర్బాష సంఘం అధ్యక్షులు రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

## యోగా అభ్యాసం ఆరోగ్య దాయకం

### కమిషనర్ పగడాల జగన్నాథం



**కమలాపురం మేజర్‌న్యూస్ :** యోగ అభ్యాసం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాధ్ తెలియజేశారు. కమలాపురం పట్టణ పరిధి యందు స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ నందు మంగళవారం నగర పంచాయతీ వారి తరఫున నిర్వహిస్తున్న యోగా శిక్షణ కార్యక్రమం ను ఆయన సందర్శించిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ అభ్యసించి మానసిక ఒత్తిడులను దూరం పోవడంతో పాటు ఆరోగ్య దాయకంగా వుండగలరని ఆయన తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రజల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన యోగా శిక్షణ కార్యక్రమంలో ప్రజలందరూ వినియోగించుకోవాలని కమిషన్ తెలియజేశారు.ఈ కార్యక్రమము నందు ప్రిన్సిపాల్ సత్య నారాయణ రెడ్డి, యోగా మాస్టర్లు మధు, వీరాంజనేయ, మెప్మా టియంసి నాగేంద్ర, సివో లు లావణ్య, ప్రజోత్, ఆర్పీలు, మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కరోనా నేపథ్యంలో మహానాడు నిర్వహణ అవసరమా

### టిడిపి కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు పనిచేయడం ఏమిటి
### కడప ఎప్పటికి వైఎస్ఆర్, జగన్ ఇలాఖానే
### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కరోనా నేపథ్యంలో మహానాడు నిర్వహణ అవసరమా అని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో కరోనా మళ్లీ వ్యాప్తి చెందిన నేపథ్యంలో, కరోనా కేసులను దాచిపెట్టి, కడప రిమ్స్ లో సైతం కరోనా కేసులు బయటపడిన సందర్భంలో 3 రోజుల పాటు కడప జిల్లాలో ఉద్దేశ్యపూర్వకంగా టిడిపి మహానాడు నిర్వహించడం సరి కాదన్నారు. కరోనా నేపథ్యంలో ప్రజలకు భరోసా కల్పించాల్సింది పోయి 5లక్షల మంది రాష్ట్ర వ్యాప్త జనసమూహంతో, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గెలిచిన మేర జనసమీకరణ చేయడం వలన కరోనా ఉధృతి చెందదా అని ప్రశ్నించారు. మహానాడు తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పెరిగే కరోనా కేసులు, మరణాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి వుంటుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు టిడిపి పార్టీ కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడంతో పాటు పట్టణాల్లో పొదుపు సంఘాల మహిళలను, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలను నిర్బంధంగా హాజరు కావాలని ఆదేశించడం వెనుక ఆంతర్యమేమిటన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ అధికారులు దీనికి తప్పక సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. 11 నెలల కాలంలో సూపర్ సిక్స్ అమలు చేయ డంలో, అభివృద్ధి చేయడంలో వైఫల్యం చెందిన కూటమి ప్రభుత్వం, జగన్ పథకాలను రద్దు చేసి ప్రజలను ఇక్కట్ల పాలు చేసిందన్నారు. కడప నడిబొడ్డున దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహం చుట్టూ టిడిపి తోరణాలు కట్టడం దారుణమన్నారు. తమదైన రోజున టిడిపి నాయకుల ఇంటిపై తాను వైసిపి జెండా అలంకరించడం తథ్యమని స్పష్టం చేశారు. టిడిపి కడప గడ్డపై మహానాడు నిర్వహించిన మాత్రాన తమకు నష్టమేమి లేదని కడప గడ్డ ఎన్నటికి వైఎస్ఆర్, జగన్ ఇలాఖానే అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, అనిల్ కుమార్, నాగేంద్ర, పాతకోట మునివంశీధర్ రెడ్డి, నాయకులు గంజికుంట ఆంజనేయులు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు ప్రజాస్వామ్య ప్రేరణకు మహాసభ

### సభలో - వల్లూరు మండల తెలుగు తమ్ముళ్లు..



వల్లూరు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు సభకు కమలాపురం నియో జకవర్గంలోని వల్లూరు మండలంలో టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు, పబ్బాపురంలో నిర్వహిస్తున్న మహానాడుకు రాష్ట్ర నలుమూలల నుంచి అలాగే దేశంలో ఉన్న తెలుగుదేశం తమ్ముళ్లు మొదటిరోజు గురువారం భారీ గా తరలివచ్చారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని వల్లూరు మండల తెలుగు తమ్ముళ్లు కదిలారు. సభా ప్రాంగణంలో వల్లూరు మండల తెలుగు తమ్ముళ్లతో కలిసి మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రేరణగా నిలిచిన మహానాడు సభలో మొదటిరోజు గురువారం భాగస్వామ్యం గర్వకారణం అన్నారు, పార్టీ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే దశగా నిలిచిందని తెలిపారు, పార్టీ సిద్ధాంతాలు ప్రజాసేవ లక్ష్యాలపై మహానాడు ఒక ప్రధాన వేదికగా నిలుస్తుంది, ఎన్టీఆర్ ఆశయాలపై ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు మహాసభకు హాజర య్యారని అన్నారు, వల్లూరు మండలం నుంచి మహానాడు మహా పండుగకు మూడు రోజులు హాజరవుతామని తెలిపారు..